# చదివి బతుకరో సర్వజనులు మీరు

ప: చదివి బతుకరో సర్వజనులు మీరు కదిసి నారాయణాష్టాక్షర మిదియే

చ: సాదించి మున్ను శుకుడు చదివినట్టి చదువు వేదవ్యాసులు చదివిన చదువు
ఆదికాలపు వైష్ణవులందరినోటి చదువు గాదిలి నారాయణాష్టాక్షర మిదియే

చ: సతతము మునులెల్ల చదివినట్టి చదువు వెతదీర బ్రహ్మ చదివిన చదువు
జతనమై ప్రహ్లాదుడు చదివనట్టి చదువు గతిగా నారాయణాష్టాక్షర మిదియే

చ: చలపట్టి దేవతలు చదివినట్టి చదువు వెలయ విప్రులు చదివేటి చదువు
పలుమారు శ్రీవేంకటపతినామమై భువి గలుగు నారాయణాష్టాక్షర మిదియే

www.telugulyrics.org



Contributed By: Somayajulu Sistla